

కె.కె. రఘునందన

పున్నయ్య గారి జనచైతన్యానికి చక్కని సందు దొరికింది. జన చైతన్యం అంటే అలనాటి స్వతంత్ర భారత సమరాన్ని, నిన్నటి సారా నిషేధ సందోహాన్ని తలపింపచేయ లేదు కాని, ఆ వీధిలో పదిమందిని, ఈ వీధిలో పదిమందిని పోగెయ్యటం వరకు మాత్రం సాధ్యం అయింది.

వేరే టముకు వేసి చెప్పక్కరలేకుండా ఆయన నోరు ఆ పనిని ఎప్పటికప్పుడు చేపడుతూనే ఉంది.

ఆ రోజు పున్నయ్యగారి మైకు గొంతును విన్న సకలజనులు వారి గుమ్మంలో తొక్కిసలాట మొదలెట్టారు. ఏమిటయ్యా అంటే ఏమిటయ్యాని ఒకటే ప్రశ్నల పరంపర.

వచ్చిన ప్రతి ఒక్కరికి విడివిడిగా, వడివడిగా చెప్పినా నోరు నొప్పి పుట్టలేదనటానికి నిదర్శనం ఆయనగారి మా ముచ్చటయిన పెద్దగొంతే....

# ఓ! గప్‌చుప్

పున్నయ్యగారి తాతముత్తాతలు రాజకీయాలలో తిరిగారుట! పాపం! ఈయనగారికి వారివానసలో ఒక్కనలును ఒంటపట్టింది కాదుమరి!! ఈ విషయం ఆయన బోళాతనంలోనే బయట పడిపోయింది. ఉన్నదాన్ని కన్నదాన్ని చూసి వ్యవహారం అట్టహాసంగా నలుగురిఎదుట బోర్లించెయ్యటం తెలుసునంతే...

అయితే చెప్పొచ్చేదేమంటే పున్నయ్యగారి దృష్టిలో, ఓ 'లంఛాచోరి' వ్యవహారం పడింది. ఈయనగారి నోరూరుకుంటుందా!! ఆ చెత్తన్నరచెత్త పనిని అందరి కళ్లల్లో పెట్టేసి తన కడుపుడుకు తీర్చుకోవద్దూ!!

దానిదీనా చెప్పొచ్చేదేమంటే - పున్నయ్యగారి ఇంటాయన ఒకవాటాను, "కోటా" వారికి కూడా ఇచ్చారు. వాళ్లేమో నిర్ణీత సమయాల్లో చవగ్గా సరుకులు అమ్మేసుకుని - దుకాణాన్ని మాత్రం అపుడపుడు చాటుమాటు పనులకు ఉపయోగించుకుంటున్నారు. ఇంతకాలం గప్‌చిప్‌గానే సాగిపోయింది. కాని పున్నయ్యగారి కళ్లల్లో మాత్రం కారం కొట్టలేకపోయారు.

కోటా రాజిగాడి పేరుమీద. మధువు అప్పలనాయుడిది. అమ్మకం పారమ్మది. కోటాలో తూనికలు, కొలతలలో గారడీలు, గమ్మత్తులు జరుగుతున్నప్పటికీ ప్రజలు కప్పను మింగిన పాములే!

అయితే రాజిగాడే ఆ దొంకతిరుగుడు లెక్కలన్నీ రాసుకుంటాడు. ఆపేరు మీద అపుడపుడు గది తెరుస్తూ తన పనులేవో చక్క పెట్టేసుకునేవాడు ఎంచక్కా!

ఎవరూ అనుమానప్పిశాచాలు కాకున్నా పున్నయ్యగారు మాత్రం ఓ కంట కనిపెడ్తూనే ఉన్నారు.

ఆరోజు మధ్యాహ్నం ఒకామె కోటాకని వచ్చింది. రాజిగాడు అటు ఇటు చూసి తలుపులు బిడాయించేసి కొంతసేపయినాక బయటకు వచ్చి చూశాడు.

పున్నయ్యగారు గుమ్మటంలా కుర్చీలో కూలబడి ఉన్నారాయె! ఆ ఆడదాన్ని బయటికెలా పంపాలో అర్థంకాని రాజిగాడు తెలివిగా బయట తాళంపెట్టి అక్కడినుంచి వెళ్లిపోయినట్లుగా - నటించి ఎదురింటి మందులకొట్టాయన మంగయ్యగారి బంట్రోతు నన్నిగాడిని తనతో 'టీ' కని తీసుకెళ్లి తాళం చెవిచేతిలో పెట్టి పున్నయ్యగార్లేని సమయం చూసి ఆ ఆడకూతురిని బయటకు పంపించేయమని చెప్పాడు.

అతడిది చావుతెలివే అయింది. ఈ బృహత్తుథకం నన్నిగాడు తాళం తీస్తున్నపుడే బెడిసికొట్టింది. పున్నయ్యగారు అగ్రహోదగ్రుడై బయటికొచ్చి తన దగ్గరున్న తాళం ఆ గదికి వేసేసి - ఈ వ్యవహారం అందరికీ తెలియాలనే చూశారు.

ఆ ప్రయత్నం వమ్ముకాలేదు. అప్పుడే నన్నిగాడిని పున్నయ్యగారు కొట్టబోవటం మందులకొట్టు మంగయ్యగారు అడ్డుకొని ఆవటం జరిగింది. అయినా పున్నయ్యగారి ఆవేశం మాత్రం గాలివాన మాదిరయింది.

ఇక జనం గురించి చెప్పాలా!!

పైసా ఖర్చు పెట్టక్కరలేని ప్రదర్శన... ఫ్రీగా వస్తే ఫినాయిల్ తాగాలని చూసే జనాల తొక్కిడికి చెప్పాలా!!

పున్నయ్యగారు ఏకాఏకిన వెళ్లి సర్పంచుగారి దగ్గర ఏకరువు పెట్టారు. వి.ఎ.వో. కి కబురు వెళ్లింది. ఆయనొచ్చాడు.

"సర్పంచుగారే ఇది తేల్చాలి, సంసారుల కొంపనుకున్నాడా? మరింకేమైనా అనుకున్నాడా....?? చౌకధరల దుకాణం చవగ్గా దొరికిందా?

ఇలాంటి రంకువన్లకి... ఇదెంత కాలంగా సాగుతోందో... నాటకాలాడుతున్నారా?? ఇందులో ఎవరెవరు భాగస్తులో నాకు తెలీదికదు. నాతాళం కూడా వేశాను... అతగాడి తాళం తీస్తాడో, బద్దలు కొడతాడో... నాకనవసరం... ఆడామెని బయటపెట్టి పంచాయితీ జరిపించండి..." రెచ్చిపోయారు పున్నయ్యగారు.

"పున్నయ్యగారన్నది రైటే! ఇదివరలో ఇటువంటివి మనవీధుల్లో కనలేదు.... వినలేదు... ప్రత్యక్ష సాక్ష్యం ఈయన... పైగా ఆడమనిషి లోపల ఉంది... వెంటనే రాజిగాడిని పిలిపిస్తారో లేక తాళం విడగొడతారో మీరే తేల్చండి..." అని మంగయ్య కూడా ప్రతాపం చూపించాడు.



మిత్రుడిని మరో మిత్రుడికి పరిచయం చేస్తూ 'వీడే ఉదయ్‌గాడని నా ఫ్రెండ్. చూడటానికి వెదవలా కనిపిస్తాడు గాని గొప్ప మేధావిలే!' చెప్పాడు సోమనాథం.

'అబ్బే అదేం లేదులెండి. సోమంగాడిలా మాత్రం కాదు' చెప్పాడు సోమనాథం.

- వి. రాజేష్,
సిద్ధిపేట



స్టేజీపై గొప్ప గాయకుడొకరు పాడుతున్నారు. ఆయన కళ్ళు మూసుకుని పాడటం గమనించిన ఒక ఆసామి 'అదేమిటి ఆయన కళ్ళు మూసుకుని పాట పాడుతున్నారు?' అడిగాడు.

"ఆయన చాలా జాలిగుండె కలవాడండి. అందుకే సభికుల బాధ చూడలేక కళ్ళు మూసుకుని పాడుతున్నాడు?' చెప్పాడో సభికుడు.

- కేవోజి రంగ,
అమలాపురం

"అయ్యో! శాంతం! శాంతం! సివిల్ సప్లైస్ రేషన్ షాపు తాళాలు బద్దలు కొట్టడం ఎంత నేరమో తెలుసా!" వి.ఎ.వో అన్నాడు.

"అయితే ఆ ఆడకూతురితో చెత్త వెధవ పనులు సాగించవచ్చునేం అది నేరం కాదా?" పున్నయ్య చిక్కగా అడిగాడు.

"అన్నీ రైటేనండీ!! అసలు వ్యక్తికి కబురు వెళ్లింది కదా! రానీండి ముందు మీ తాళం మీరు వావను తీసుకోండి. లేకుంటే ఈ లోగా ఆ ఆడదేమైనా అఘాయిత్యం చేసుకుంటే ఆ కథంతా మరచిపోయి మిమ్మల్ని నిందితుడిగా ఇరికిస్తారు" సర్పంచు అనగానే పున్నయ్యగారి భయం అంత ఇంత కాదు.

"నాకేం బాధ... నాదా ఈ వూరు కాదు. ఇది అందరి సమస్య. నల్గురికీ తెలియాలని చెప్పా గాని నాకేం... మీరే తేల్చుకోండి " అని తనమట్టుకు తాను తాళం తెరిచేశారు.

"తలుపు సందులోంచి ఆకుపచ్చ చీర కనిపిస్తోంది... చూడండి" ఎవరో అన్నారు. అంతే సర్పంచ్ దగ్గరున్న యావన్మంది జనం ఉన్నపళంగా కోటా గది దగ్గర జమయింది.

ఒక్కొక్కరు వంతులవారీగా బైస్కోపు చూసినట్లుగా చూశారు.

"నల్లగా ఉందెవరోగాని"

"పైగా ఏడుపొకటి మొహానికి"

"పోనీ ప్రాణంతో ఉంది కదా!! రక్షించారు" పున్నయ్య గారి ప్రాణం కుదుటపడింది. వి.ఎ.వో.కి ఆ విషయం బుజాన పెట్టారు.

"ఏమ్మా? కోటాలేని సమయంలో నీకక్కడ పనేంది.. పైగా ఈ ఏడుపేంటి!?" వి.ఎ.వో. లాయర్‌గా మారి ప్రాసిక్యూషన్ ప్రారంభించేడు.

"మాది అగ్గురోరం బాబూ! రాజిగాడు మా బావే! గోదువలిత్తానని సెప్పి మద్దినేల పిలిశాడు. నన్ను లోన గదిల ఉంచి ఏడకెల్లాడో నాకు తెల్వదు.. నాన్సాసేనర్కి తాళంవేసేసినారు. అంతేగాని నాకే పాపంతెల్వదు బాబూ!" ఏడుస్తూ చెప్పింది.

"అయితే తాళం వేసినట్లు తెలిసాకయినా తలుపులు బాది కేకలేయలేందుకని..." ఏవివో అడిగాడు మరల.

"మాబావ ఇగటా లిక్కాబోలుని ఏసాడనుకున్నా గాని.. మీరంత రంకుకడ్తారని తెలిత్తే నా నోల్ల కుంటానా!' అంది స్థాయి పెంచి.

"అంటే మేమంత రామని.. ఈ రంకు బొంకులు ఎవరికీ తెలీవని అనుకున్నారు.. ఛ ఛ.. చెతకారీ వెధవలు...చెతకారీ వెధవలు" ఏవివో అంతకంటే గట్టిగా అన్నాడు.

"అదుగో రాజిగాడు వస్తున్నాడు" అని చెప్పంగానే సర్పంచుగారింటి దగ్గరికి పరుగెత్తినారంతా.

రాజిగాడు నిమ్మకు నీరెత్తని బావతులాగే ఉన్నాడు.

సర్పంచు గట్టిగా కసిరి- "ఏరా! నీకింకెక్కడా చోటు దొరకలేదన్నమాట.. ఇదెంతకాలంగా సాగుతోందిరా వెధవా!" అన్నాడు.

"బియ్యానికి వొచ్చినాది బాబూ! దాన్ని పెట్టి నేను బీడి తెచ్చుకుందికెళ్లాను బాబు!! ఈ లోగా కుక్కలు దూర్తాయని తాళం వేసినాను" చెప్పాడు.

"నువ్వుపెట్టిన తాళం మరి మంగయ్య బంట్రోతు ఎందుకు తీయబోయాడు... చెప్పవయ్యా! పైగా నువ్వే

మీ బియ్యానికి వచ్చిందీ అంటున్నావు.. అదేమో గోధుమలకోసం వచ్చానూ అంటూంది. అయినా ఈ ఊరి కోటా, పై వూరిదానికి ఎలా ఇస్తానన్నావు!" సర్పంచే తిరిగి అడిగాడు.

పొంతనలేని రాజిగాడి సంజాయిషీ సబవుగా తోచలేదు. 'దబాయింపు' సెక్షన్ మహా గొప్పదికదా! అందుకు దాన్నివాడుకుందామనుకున్నా కుదరలేదు.

'అయ్యా పున్నయ్యగారూ! ఈవిషయంలో ప్రత్యక్ష సాక్షులు మీరు.. ఏ విధంగా చేయాలంటే అలా చేద్దాం..." ఏవేవో అడిగి జవాబుకోసం ఎదురుచూశాడు.

"మొదట చూసింది నేనేకావచ్చు.. కానీ ప్రస్తుతం ప్రత్యక్షంగా అందరూ సాక్షులే! అందుకు అందరి ఎదుట ఆమెని బయటకు రప్పిస్తే తరువాత తేలుద్దురుగాని... ఇంక కోటా దుకాణంలో ఈ వీధిలోంచే ఎత్తేయాలి..." అన్నారు.

వదండంటే వదండని సర్పంచ్, వి.ఎ.ఓ అంతా కోటాషాపు దగ్గరికి నడిచారు.

ఎలక్షన్ కౌంటింగ్ ముందు సీలు విప్పదీసినట్లుగా గది తాళం తెరిచారు.

అంతే! ఆ వగలాడి పాపం కడివెడు కన్నీళ్లు చాలవన్నట్లుగా ఎక్కువ ఎక్కువగా ఏడ్చేస్తూ ముక్కు చీదేస్తూ బయటపడింది. పైగా - "మీ ఊరోళ్లు సాలా బాగా సేసినార్లెండి... ఏదో మామూలుగా వత్తే - నాకూ, అడికీ రంకు కట్టి ఈ కొట్లో వడ్తేసింది కాక, ఇకయికలూ పకపకలూనా! మీకూ సెల్లెళ్లూ, అక్కలు ఉన్నారయ్యా! నా ఉసురు మీకు తగలకపోదు... మీరన్నమాటలకి ఉరోసుకు సావాల..." తెగ ఏడ్చేసింది.

ఆడ మగ అంతా, చిన్న పెద్ద అనకుండా ఆ సుందరాంగి ఎవరాని చూడ్డానికే ఎగబడ్డారు. నల్లగా ఉన్నా చిన్నకళ ఉట్టిపడుతోంది. "అగ్రహారం" గుంట ఇది... దీని మొహం మండా... ఆడదానికి ఎంతపొతరం..." అని రకరకాలుగా గుసగుసలు... అయితే ఈవిడ గాని అఘాయిత్యం చేసిందంటే ఆ కేసు బనాయింపు తమమీద పడ్డం ఖాయమని దివ్యదృష్టితో గ్రహించిన సర్పంచ్‌గారు, అంతకంటే రెండాకులు ఎక్కువ చదివిన వి.ఎ.వో. మహాశయుడు కలసి రాజిగాడినిచ్చి దాన్ని దిగబెట్టి రమ్మని చెప్పారు.

అయితే వాళ్లు వెళ్లిన పిదప రకరకాలుగా తిట్టుకుంటూ, ఏహ్యత కనబరుస్తూ జారుకున్నారు ఒక్కొక్కరూ!

అంతవరకూ వర్షంలో తలదాచుకుని వర్షం తగ్గగానే గుహలోంచి బయటపడ్డ మృగాల్లా బయటకొచ్చారు పారమ్మ, అప్పలనాయుడు.

ఘ వాళ్లిద్దరూ ఈ విషయం తెలీని సంగనాచులేనట... రాజిగాడిలాంటి శృంగార పురుషుడని తెలిస్తే చేరనిచ్చే వాళ్లం కామని చెప్పారు. ఈ సదాచారులు! వారిది నటనని పున్నయ్య పోల్చుకనా!?

ఇదంతా జరిగాక ఇంటి యజమాని సింహాచలం నుండి వచ్చాడు! సంగతి తెలుసుకుని ముక్కున వేలేసుకున్నాడు. ఎమ్.ఆర్.వొకి రిపోర్టిస్తానన్నాడు. వెంటనే



భర్త: వంటింట్లోంచి ఏదో మాడిపోయిన వాసన వస్తోంది. ఏమిటది?

భార్య: [కూతురి జట్టుకత్తూ కోపంగా] నా తలకాయ...

భర్త: ఒహో అలాగా అయితే ఫర్వాలేదు. వంకాలనుకున్నాను పదిరూపాయలకు కిలో ఉన్నాయవి.

-పి. జోత్స్న
భువనగిరి

కోటా సరుకుని ఎక్కడికైనా మార్చేసుకుని ఖాళీ చేయమని చెప్పేశాడు.

పారమ్మ, నాయుడు దిమ్మెరపోయారు. తప్పుతుందా!! ఈ 'తంతం'తా ముగ్గురూ కలసి ఆడిన బాగోతంలా కనబడ్డది - ప్రతి ఒక్కరికి.

జనం ఆ విషయం మరచిపోయారు-

రెండు నెల్ల తరువాత-

ఒకరోజు-

పున్నయ్యగారికెందుకో ఆ రాత్రి నిద్ర పట్టలేదు... అటు ఇటు దొర్లుతున్నారు. బయట గాలి వస్తుందేమోనని వీధిలోకి మంచం ఈడ్చుకున్నారు. మధ్య రాత్రివేళ "బర్రు" మంటూ ఆటో ఒకటి వచ్చింది.

లేచి కూర్చున్నారు పున్నయ్యగారు.

ఆ వీధిలో పెద్దదొర ఇంటిముందు ఆగింది. అందులోంచి ఎవరో దిగి లోనికి వెళ్లారు. ఆటోవాడు సిగరెట్ ముట్టించుకుని బయటే ఉండిపోయాడు. మరలా తెల్లార్తునే ఆటో తిరుగుముఖం పట్టింది.

పున్నయ్యగారికి అదేమిటో తెలుసుకోవాలన్న కుతూహలం బయలుదేరింది. మర్నాడు ముందు రోజులాగే ఆటో వచ్చింది.

ఆటోవాడు సిగరెట్ ఆరిపోతే అగ్గిపెట్టె కోసం పున్నయ్యగారి దగ్గరకు వచ్చాడు. అగ్గిపెట్టె ఇస్తూ మెల్లమెల్లగా కూపీ లాగారాయన.

"ఈ అమ్మాయి దొరగారి సెకండ్ సెటప్...! దొరగారు మహా అదృష్టవంతులు...ఆయనే టౌన్లో ఈవిడగారి దగ్గరకు వెళ్లి వచ్చేవారు కానీ దొరగారి పెళ్ళాంలేదుట... అందుకని ఈవిడగారిక్కడికి దయచేసింది... రోజూ వచ్చిపోతోంది... మెరుపు తీగంటే నమ్మండి" అనేశాడు.

పున్నయ్యగారికి ఆ మెరుపుతీగనోసారి తనివితీరా చూడాలన్న కాంక్ష బయలుదేరింది. ఆటోవాడితో సహా మెల్లగా వెళ్ళి ఆమె వచ్చే సమయానికి చెట్టుచాటు నుండి చూశారు.

తనవి వెయ్యికళ్లయితే బాగుంటుందనిపించింది. ఆటో వెళ్లిపోయినా ఆ 'మెరిక' లాంటి మగువే కళ్లల్లో కొచ్చి వేధించసాగింది.

పున్నయ్యగారు కడుపులో ఉన్నది దించుకోవాలి కదా! లేకపోతే తృప్తి ఉండదు... అలా అనుకున్న వెంటనే గురకనిద్ర పెడుతున్న మంగయ్యని లేపేసి... విషయం చెవిన వేశారు.

తనని అంతగా గాఢ నిద్రనుండి లేపినా ఆగ్రహం ప్రదర్శించని మంగయ్య తనకు ఆమెను చూపించకుండా పోయినందుకే తెగకోపం కలిగింది.

అయితే మంగయ్య దుగ్ధమర్నాడే తీరిపోయింది.

పున్నయ్యగారు ఆ మెరుపుని చూపించారు.

"దొర మహర్జాతకుడయ్యా! ఇంద్ర భోగం... ఎలా పుట్టాడో గాని, గుట్టు చప్పుడు కాకుండా సాగిస్తున్నాడు... పున్నయ్యా! జనచైతన్యం అంటుంటావు కదా! దొర విషయం జనాలకి..." మంగయ్య నోటిని అమాంతం తన చేత్తో మూసేసారు పున్నయ్యగారు.

"అఁ!అఁ! ఇది దొర వ్యవహారం... నన్ను నిన్ను కలియబెట్టి తంతాడు.. పెద్ద వారి విషయాల్లో తలదూర్చటం ప్రమాదం... మనకేల..." అని చేతులు దుపులుకున్నారు పున్నయ్యగారు.

మొత్తానికి ఆడంగుల చెవిన, భోగట్టా పడింది. దొరగారి అర్ధరాత్రి సుందరిని చూడాలని చాటుమాటుగా కొందరు, పట్టిగ్గా వీధిలో కొందరు నిలబడి, ఆమె మేడమెట్లు ఎక్కేటప్పుడు, ఆటోలో దిగేటప్పుడు చూసి మురిసిపోసాగారు.

ఆమెది ఏమందమేమందం!?...ఆహా! ఎంత భాగ్యమోకదా దొరగారిది? నాలుగునాళ్ళు గడిచాయి.

ఇది సర్వవిదితమైపోయింది. సాదాసీదా వ్యవహారమూ అయిపోయింది.

అయితే ఆ రోజు రాజిగాడి సంగతి బట్టబయలు చేసినప్పుడు అసహ్యంతో, ఆశ్చర్యంతో ముక్కునవేలు వేసుకున్న లోకం-

దొరగారి ఉంపుడుగత్తెగా రాత్రి వస్తున్న సుందరి మరెవరో కాదు.

అగ్రహారం దాని చెల్లెలే 'చంద్రకాంత'

అని తెలిసినపుడూ-

ముక్కున వేలేసుకుంది!

"ష్!" గుప్‌చుప్ మని'...



అర్ధరాత్రి పూట మురికి కాల్వలో ఏదో వెతుక్కుంటున్న వ్యక్తి నుద్దేశించి.

"ఏమయ్యా ఏమిటీ వెతుకుతున్నావు?" అడిగాడు కానిస్టేబుల్.

"వంద రూపాయల కోసం" చెప్పాడా వ్యక్తి.

"పడిపోయాయా... ఎలా పడ్డాయి?" వెటకారంగా అడిగాడు కానిస్టేబుల్

"పడలేదయ్యా బాబు దొరుకుతాయేమోనని" చెప్పాడా తాగుబోతు.

-ఎం. ప్రసన్నకుమార్
భీమవరం